9

# 2 సమూయేలు: దేవుని హృదయానుసారుడైన మనుష్యుడు

**చదువవలసిన అధ్యాయాలు:** 1-7, 9-20, 23, 24.

**శీర్షిక**

2వ సమూయేలులో సమూయేలు కన్పించకపోయినా, అది అతని పేరును కలిగియుంది ఎందుకంటే 1, 2 సమూయేలులు అసలులో ఒకే గ్రంథమైయుండేవి (1 సమూయేలు నోట్సు చూడు).

**పూర్వ చరిత్ర**

2 సమూయేలు దావీదు పరిపాలనను గూర్చినది. దావీదు మొత్తంమీద 40 సంవత్సరాలు ఏలుబడి చేసినా, వీటిలో కేవలం 33 సంవత్సరాలు మాత్రమే ఇశ్రాయేలీయులందరి మీద ఏలాడు; 7 సంవత్సరాల 6 నెలలు అతడు యూదావారిని మాత్రమే పాలించాడు (5:4, 5). సొలొమోను మరణానంతరం విభాగ రాజ్యము చీలిపోయేవరకు ఈ విభజన కొనసాగింది.

తక్కినవారి పరిపాలనలన్నియు కొలవబడడానికి దావీదు పరిపాలన కొల ప్రమాణంగా మారింది (1 రాజులు 15:3; వగైరాలు). దావీదు యొక్క సాధనలలో యెరూషలేమును రాజధాని నగరుగా చేసికొనడం (5:6-10) ఒకటి, ఎక్కువమంది ఇశ్రాయేలీయుల మనస్సుల్లో ఆ పట్టణము వారి మతానికి కేంద్రంగా నిలిచిపోయింది.

బైబిలు దేవుని గ్రంథం అది మానవమాత్రుల గ్రంథం కాదు అనే రుజువులలో ఒకటి దాని మహా గొప్ప పాత్రలకు సంబంధించిన బహిర్గతత. దావీదు పాపాలను కప్పివేయడం జరుగలేదు. దావీదు "దేవుని హృదయానుసారుడు" అని అన్నది అతడు పరిపూర్ణుడైనందున కాదు, కాని అతడు మారుమనస్సు పొంది దేవుని యొద్దకు తిరిగి రాగోరినందుననే (కీర్తనలు 32, 51 చూడు).

నాతాను మరియు గాదు అనేవారు దీని లేఖకులైయుండే అవకాశముంది (1 సమూయేలు నోట్సు చూడు).

**అవుట్‌లైన్**

I. దావీదు యొక్క కీర్తి (1–10).
   A. దావీదు సౌలు మరణ విషయంలో విలపిస్తాడు (1).
   B. దావీదు యూదావారిమీదనే రాజుగా చేయబడ్డాడు (2:1–11).
   C. సైనిక సంబంధం కాని యుద్ధ కాలం (2:12–4:12).
   D. దావీదు ఇశ్రాయేలీయులందరిపై రాజుగా చేయబడ్డాడు; అతడు అద్భుతరీతిగా పరిపాలన చేస్తాడు (5, 6).
   E. శాశ్వత రాజ్యమును గూర్చిన నిబంధన చేయబడింది (7).
   F. దావీదు పాలన యొక్క ఉన్నత దశ (8–10).

II. దావీదు యొక్క అవమానము (11–24).
   A. బత్షెబతో దావీదు పాపము (11).
   B. దావీదు మారుమనస్సు (12:1–14).
   C. ఖడ్గము వాని యింటిని విడువదు (12:15–18:33).
      1. అతని శిశువు చనిపోవడం (12:15–25).
      2. తామారు చెరచబడడం (13:1–22).
      3. అబ్షాలోము అమ్నోనుపై పగతీర్చుకొనడం (13:23–29).
      4. అబ్షాలోము తిరుగుబాటు (14–17).
      5. అబ్షాలోము చంపబడడం (18).
   D. దావీదు చివరి దినాలు కలతతో కూడినా, విజయవంతంగా ఉన్నాయి (19–24).
      1. దావీదు తిరిగి యెరూషలేములో నిలదొక్కుకున్నాడు (19).
      2. మరల సివిల్ వార్ (20).
      3. కరవు మరియు యుద్ధం (21).
      4. కృతజ్ఞత కీర్తన (22).
      5. దావీదు తుది పలుకులు (23).
      6. జనాభా లెక్కల పాపము, తెగులు (24).

**2 సమూయేలునుండి పాఠాలు**

పాప ఫలితాలకు సంబంధించి దావీదు జీవితము గొప్ప సాదృశ్య పాఠంగా నిలిచింది. గలతీయులకు 6:7, 8లో వ్రాయబడిన సత్యము విశ్వం యొక్క వస్త్రం మీద లిఖితమయ్యింది: "మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. ఏలాగనగా తన శరీరేచ్ఛలనుబట్టి విత్తువాడు తన శరీరమునుండి క్షయమను పంట కోయును, **ఆత్మ**నుబట్టి విత్తువాడు **ఆత్మ**నుండి నిత్యజీవమను పంట కోయును." ఒకడు మారుమనస్సు పొందినప్పుడు పాప దోషము తొలిగింపబడినా, పాప ఫలితాలు చుట్టు తిరుగుతునే ఉంటాయి. 60 నిమిషాల కార్యము 60 సంవత్సరాల

జీవితాన్ని పాడు చేయవచ్చు. యువకులారా, వృద్ధులారా, పాపమునుండి తొలిగిపొండి! పాపము భయంకరమైనది!

తప్పుడు భావాలు కలిగించడానికి ఎల్లప్పుడు ఎవరో ఒకరు మనచుట్టు ఉంటారు (13:3–5).

"నీవు నన్ను ప్రేమించినట్టయితే, నాతో పండుకొంటావు" అని నియమం లేని పురుషులు స్త్రీలతో అంటారు. వారు తమ పనిని ముగించుకున్న తరువాత, వారి "ప్రేమ" సాధారణంగా కారిపోతుంది. తిరిగి ద్వేషించడానికి మళ్లుకుంటారు (13:1, 15).

ఆలోచనను రేకెత్తించే రెండు వచనాలు 12:23, "ఇప్పుడు చనిపోయెను గనుక నేనెందుకు ఉపవాసముండవలెను? వానిని తిరిగి రప్పింపగలనా? నేను వానియొద్దకు పోవుదును గాని వాడు నాయొద్దకు మరల రాడని వారితో చెప్పెను." రెండవది 24:24లో యెబూసీయుడైన అరౌనాతో దావీదు యిలా అన్నాడు, "... వెలయియ్యక నేను తీసికొనినదానిని నా దేవుడైన యెహోవాకు దహన బలిగా అర్పించను."

గొప్ప బైబిలు అధ్యాయాలలో ఒకటి 2 సమూయేలు 7, అందులో దేవుడు దావీదుతో చేసిన నిబంధన కన్పిస్తుంది. ఆ వాగ్దానం పాక్షికంగా సొలొమోనులోను, యూదా రాజుల్లోను నెరవేర్చబడింది (1 దినవృత్తాంతములు 22:6–10; 28:3–6), కాని ప్రభువైన *యేసుక్రీస్తు అవతరించడంతో సంపూర్ణంగా నెరవేర్చబడింది* (హెబ్రీయులకు 1:1–8).

---

## నవ యువకుని తిరుగుబాటు (2 సమూయేలు 13-18)

"– నా కుమారుడా అబ్షాలోమా, నా కుమారుడా అబ్షాలోమా, అని కేకలు వేయుచు, అయ్యో నా కుమారుడా, నీకు బదులుగా నేను చనిపోయినయెడల ఎంత బాగుండును; నా కుమారుడా అబ్షాలోమా, నా కుమారుడా" అని ఏడ్చుతూ తన చెక్కిళ్ల మీదుగా జారుతున్న కన్నీళ్లతో దావీదును చిత్రించుకో (2 సమూయేలు 18:33). దావీదు అంతగా ప్రేమించిన యువకుని గూర్చి చూద్దాం.

I. వాగ్దానముతో కూడిన యువకుడు.
   A. మన కథ అబ్షాలోము నవ యువకుడైయున్నప్పటినుండి ఆరంభమౌతుంది.
      1. మన ప్రపంచం యువక ప్రపంచం. జనాభాలో ఎక్కువ మంది యువకులు – మిగిలినవారిలో ఎక్కువమంది యువకులైయున్నట్టు నటిస్తుంటారు.
      2. యౌవనకాలం అద్భుతమయ్యింది. కాని అది బాధ్యతతో కూడిన కాలమైయుంటుంది కూడా.
   B. అబ్షాలోము యువకుడు మాత్రమే కాదు, అతనికి గొప్ప భవిష్యత్తు ఉంది.
      1. అతడొక రాజు కుమారుడు – రాజైన దావీదు.

2. సౌందర్యవంతుడుగా దీవించబడ్డాడు. అతడు ప్రజాభిమానం పొందినవాడు.

II. తిరుగుబాటుదారుడు.

A. అబ్షాలోమువంటి యువకులకు తిరుగుబాటు అనేది జీవిత విధానం.

1. వారి నవ యవ్వనంలో ఎక్కువమందికి తిరుగుబాటు గుండా వెళ్లడం పరిపాటి అయితే వారిలో అధిక సంఖ్యాకులు ఈ కాలంలో తక్కువ నష్టంతో బయటపడతారు.
2. అయితే, కొందరికి ఈ తిరుగుబాటు జీవిత విధానంగా మారిపోతుంది, దీనిలోనుండి ఎన్నడు బయటపడరు. అబ్షాలోము వారిలో ఒకడు.

B. సమస్య ఏమంటే అబ్షాలోము హృదయం సరియైనది కాదు.

1. వెలుపటికి అతడు సౌందర్యవంతుడు; లోపల అందహీనుడు.
2. బత్షెబతో దావీదు పాపాన్ని అతడు సూచిస్తుండవచ్చు – ఒకవేళ దావీదు అతనిని అలక్ష్యం చేసియుండవచ్చు – అయితే దేవుని ఎదుట తన విషయమై తాను బాధ్యుడు.

C. అతని తిరుగుబాటు చర్యలలో కొన్ని.

1. అతడు మోసయుక్తమైనవాడు. ఒక రూపాన్ని అతడు తన తండ్రికి కనుపరచేవాడు, మరొక రూపాన్ని జనులకు కనుపరచేవాడు. సపోర్టు కొరకు గుస గుసలాడనారంభించాడు.
2. అతడు తప్పుడు మూకతో పరుగెత్తాడు.
   ఎ. తప్పుడు గుంపును కూర్చుకొని వారితోనే నిలిచిపోయాడు.
   బి. గుంపుతో కలిసిపోవద్దని యేసు సవాలు చేశారు. అది కష్టమే కాని ఆయన మనకు సహాయం చేయగలరు.
3. అతడు అవినీతిపరుడు.
   ఎ. అతని అవినీతి కథ నీచమైనది.
   బి. దేవుడు లైగింక వరాన్ని యిచ్చాడు దాన్ని దుర్వినియోగం చేయవద్దు.
4. అతడు స్వార్థపరుడు. అతడు రాజు కాగోరినందున (20000) ఇరవైవేల మందికి పైగా చంపబడ్డారు. తన మార్గాన్ని సాధించుకొనడానికి ఎవరు గాయపడ్డారనేది అతడు లక్ష్యపెట్టలేదు.

D. అతని సమస్యల్లో ఒకటేమంటే అతనికి ఒక మతముంది, కాని అది బహు కొంచెం – తన జీవితం మీద ప్రభావం కలిగించడానికి చాలినది కాదు.

III. చివరికి తీర్పు వచ్చింది.

A. దేవుడు అతనియెడల శాంతముగలవాడైయున్నాడు – కాని చివరికి అబ్షాలోముకు తీర్పు వచ్చింది.

1. అది యువకులకు వస్తుంది, వృద్ధులకు వస్తుంది.
2. విషాదకరమైన అబ్షాలోము చావు. (అది విలువైనదేనా, అబ్షాలోమా?)

B. చెప్పవలసిన పాయింటు: అతనిపట్ల దావీదు ప్రేమ తీర్పు రాకుండ చేయలేదు.

1. మనం ప్రారంభించిన దృశ్యానికి తిరిగి వెళ్లు.
2. దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు! నీ కొరకు మరణించడానికి ఆయన తన కుమారుని పంపాడు! నీవు ఆయనను నిరాకరించినట్టయితే, తీర్పు వస్తుంది! దేవునికి విరోధంగా తిరుగుబాటు చేయకు!

ముగింపు

తల్లిదండ్రులకున్న ప్రేమ ఎంత గొప్పదైనా పాప ఫలితాలను ఆపలేదు. తిరుగుబాటు తనంగల పిల్లలు నశించిపోతారు, వారి తల్లిదండ్రులు వారితో బాధననుభవిస్తారు. మన తండ్రియైన దేవుడు మన పాపఫలితాలను పక్కకు తిప్పి ఉంచే ఏర్పాటు చేశాడు. ఆయన ప్రేమను దాటి తీర్పును కోరుకొనవద్దు!